అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి 93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com
# అక్షరకలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

సంపుటి : 17 సంచిక : 313 | 24-12-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## కృష్ణా నదీ జలాలపై
# అవగాహనా రాహిత్యం

సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్
ఉత్తమ్ కుమార్ రెడ్డికి
అసలు విషయమే తెలియదు
నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు

6 లో..


అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

## కెసిఆర్ రాకతో
# సర్కార్‌లో వణుకు

అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు
సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం
అందుకే సచివాలయానికి రావడం లేదు
బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

2 లో..



## కెటిఆర్, హరీస్‌లకు నోటీసులంటూ లీకులు

### లీకు వీరుడు రేవంత్ అంటూ జగదీశ్ రెడ్డి విమర్శలు

నల్లగొండ, అక్షరకలం ప్రతినిధి



ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, సీనియర్ నేత హరీష్ రావుకు నోటీసులు ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి లీకులు ఇవ్వడంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇస్తామని రేవంత్ రెడ్డి లీకు ఇచ్చిందని జగదీశ్‌రెడ్డి చెప్పారు. వాడు ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి రోజు నుంచి ఫోన్ ట్యాపింగ్ గురించి ఏడుస్తున్నాడని మాజీ మంత్రి విమర్శించారు. కరెంట్ గురించి ఇలాగే ఏడ్చిండని, దానికి సంబంధించిన రిపోర్టు రాగానే సిగ్గుతో మడిచి కనబడని చోట పెట్టుకున్నడని అన్నారు. 'కేసీఆర్ మల్లెపూవు లాగ ఉన్నాడురా.. కాంగ్రెస్, బీజేపీల కంటే గొప్పగా 24 గంటలు కరెంట్ ఇచ్చిండు' అని రిపోర్టులో వచ్చిందని ఆయన గుర్తుచేశారు. కాళేశ్వరం మీద కూడా రేవంత్ ఏడ్చిండని, కానీ కోర్టు దాన్ని రిపేర్ చేయిరా అని చెప్పిందని అన్నారు.

## సర్పంచ్‌లకు సిఎం రేవంత్
# శుభాకాంక్షలు

### పంచాయితీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు.. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతారని.. మీరంతా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో.. నవంబర్ 11, 14, 17 తేదీల్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచింది. మూడు దశల్లో మొత్తం 6821 స్థానాల్లో గెలుపొందింది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 3520 స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 703 స్థానాల్లో గెలిచింది. ఇతరులు 1654 స్థానాలను గెలుచుకున్నారు.



## బంగ్లాదేశ్‌లో అల్లర్లు.. హిందువుల ఊచకోత

బంగ్లా హైకమిషన్ ముందు విహెచ్‌పి ఆందోళన

2 లో..

## మావోయిస్టులకు
# భారీ ఎదురు దెబ్బ..

### మరో 22 మంది లొంగుబాటు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మావోయిస్టు పార్టీకి ఏవోబిలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మరో 22 మంది నక్సల్స్ లొంగిపోయారు. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో ఆ రాష్ట్ర డిజిపి ఎదుట ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మావోయిస్టుల వద్ద ఉన్న 14 ల్యాండ్‌మైన్లను పోలీసులకు అప్పగించారు. వీరందరిపై కలిపి రూ.2.18 కోట్ల రివార్డు



ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 2026 నాటి దేశంలో నక్సలైట్లు లేకుండా చేస్తానని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సాయుధ బలగాలు ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్ట పేరుతో నక్సల్స్‌పై విరుచుకుపడుతున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణిస్తున్నారు. అదే స్థాయిలో పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. ఈ నేపథ్యం లో మావోయిస్టు పార్టీ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి.

## వాజ్‌పేయి జీవితం
# స్ఫూర్తిదాయకం



### భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

హైదరాబాద **అక్షరకలం ప్రతినిధి**
మాజీ ప్రధాని, దివంగత నాయకుడు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ జీవితం తెరిచిన పుస్తకం అని.. ప్రతి పేజీ స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు భారత మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం వాజ్‌పేయ్ నిరంతరం కృషి చేశారని చెప్పారు. కేంద్ర సాంస్కృతిక శాఖ, త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణగూడ కేశవ్ మెమోరియల్ కళాశాలలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు, ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అటల్ బిహారీ వాజపేయి జీవితం గురించి, ఆయన పరిపాలనా దక్షత గురించి వెంకయ్య నాయుడు కీలక ప్రసంగం చేశారు. బీజేపీకి బలమైన పునాది వేసిన వ్యక్తుల్లో వాజ్‌పేయి ముందు వరుసలో ఉంటారని కీర్తించారు. వాజ్‌పేయిని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ శిష్యుడిగా ఎంచుకున్నారని చెప్పారు. వాజ్‌పేయి పాలన అంటే సుపరిపాలన అని.. యువతకు వాజ్‌పేయ్ ఆదర్శనం అన్నారు సూచించారాయన. నైతిక పాలన, సామాజిక బాధ్యత, రాజ్యాంగం పట్ల అంకిత భావంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు.

# మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.



## తెలంగాణకు స్పష్టమైన విజన్
# తెలంగాణ రైజింగ్

అన్ని శాఖలకు సంబంధించి పాలసీ
క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

2 లో..



ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

### అర్థరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు

### సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం

### అందుకే సచివాలయానికి రావడం లేదు

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్ లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

# బంగ్లాదేశ్‌లో అల్లర్లు..హిందువుల ఊచకోత

### బంగ్లా హైకమిషన్ ముందు విహెచ్‌పి ఆందోళన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

: బంగాలో అల్లర్లు, హిందువలుపై ఊచకోతలకు నిరసనగా విహెచ్‌పి ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద మంగళవారంనాడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున బంగ్లా హైకమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఢిల్లీ పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రదర్శకులు బారికేడ్లను నెట్టుకుని లోపలకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఢాకాలో జరిగిన ఘటనను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీహెచ్‌పీతో పాటు పలు హిందూ సంస్థలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నాయి. బంగ్లాదేశ్‌లోని మయమన్ సింగ్ జిల్లాలో గత వారం దీపు చంద్ర దాస్ అనే 25 ఏళ్ల హిందూ యువకుడిని దుండగులు గతవారంలో దారుణంగా కొట్టిచంపారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై పడేసి నిప్పుపెట్టారు. ఈ ఘటనపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ దేశాలు సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించాయి. దీపు చంద్రదాస్ దారుణ హత్యతో ప్రమేయమున్న 12 మందిని బంగ్లా పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంగ్లాదేశ్‌లో గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగడానికి దారితీసిన విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన షరీఫ్ ఒస్మాన్ హాదీపై గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల కాల్పులు జరపడం, సింగపూర్‌లో చికిత్స పొందుతూ అతను కన్నుమూయడంతో దేశ వ్యాప్తంగా హింసాకాండ చెలరేగింది. దీనికి కొనసాగింపుగా నేషనల్ సిటిజన్ పార్టీ యువనేత మొతలేబ్ సిక్దార్‌పై సోమవారంనాడు గుర్తుతెలియని సాయుధుడు కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో అతని తల ఎడమ వైపు తూటా దూసుకెళ్లింది. ప్రస్తుతం ఆసుపత్రిలో సిక్దార్ చికిత్స పొందుతున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

# ఉప్పల్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

### వెల్డింగ్ చేస్తుండగా చెలరేగిన మంటలు

### కాలిబూడిదైన కర్మాగారం

హైదరాబాద్,

ఉప్పల్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఏర్పడిన స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. వర్క్‌షాప్‌లో ఫర్నిచర్ తయారీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెలువడిన స్పార్క్ ఫోమ్ కలపను తాకడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నిచర్ వర్క్‌షాప్‌లో అధికంగా ఉండే ఫోమ్, ప్లైవుడ్, కెమికల్ కోటింగ్ పదార్థాలతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాద తీవ్రతతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు ప్రాణ భయంతో భయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా వ్యాపించడంతో శ్వాస తీసుకోవడంలో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కొందరు పిల్లలు, వృద్ధులు భయంతో అరుస్తూ బయటకు రావడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు ఇతర భవనాలకు వ్యాపించకుండా నియంత్రించారు. కొంతసేపటి తర్వాత మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌కు భారీగా నష్టం జరిగింది. అయితే, నష్టం విలువ ఎంత అన్నది అధికారికంగా ఇంకా వెల్లడించలేదు.÷రిద్ది రోజుల్లోనే షాప్ ఓపెనింగ్ చేయాలనుకున్నామని.. అంతలోనే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయం. వెల్డింగ్ పనులు చేస్తున్న కార్మికులు కూడా సురక్షితంగా బయటపడినట్లు సమాచారం. ఈ ఘటనపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో హైదరాబాద్ నగరంలోని ఫర్నిచర్ వర్క్‌షాపులు, చిన్న పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రత్యేకంగా ఫోమ్, కెమికల్స్, వెల్డింగ్ వర్క్ ఉన్న చోట్ల అగ్ని ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటన భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

### అన్ని శాఖలకు సంబంధించి పాలసీ

### క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు

### ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి

### అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి





### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# కెసిఆర్ ధోరణి మార్చుకో

### తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు

### అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

### ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి



ఖమ్మం అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు కాంగ్రెస్ విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.





# అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

### ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ

### టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్' నిర్వహించిన చంద్రబాబు




**అమరావతి,**

ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ



కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు. సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే... మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీ నుంచి 50 వేల మంది ఏఐ, క్వాంటం నిపుణలను తీర్చిదిద్దేలా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖను ఏఐ హబ్, అమరావతిని క్వాంటం వ్యాలీగా రూపొందించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి రాష్ట్రంలో తాను అనుసరించిన పాలసీనే ఏపీ డెవలప్‌మెంట్ కోసం సీబీఎన్ మళ్లీ అమలు చేస్తున్న పరిస్థితి. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఐ, క్వాంటం నిపుణులను అందించేలా ఏపీలో ఎకో సిస్టంను చంద్రబాబు తయారు చేస్తున్నారు. మరికొన్ని నెలల్లో ఏపీకి క్వాంటం కంప్యూటింగ్ మెషిన్ రానుంది. మరో ఎడెనిమిది నెలల్లో క్వాంటం వ్యాలీలో క్వాంటం టవర్లు సిద్ధం కానున్నాయి. ప్రణాళికల్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా టెక్ స్టూడెంట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున క్వాంటం టాక్ నిర్వహించారు. చంద్రబాబు నిర్వహించిన క్వాంటం టాక్ కార్యక్రమంలో టెక్ స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ అభిప్రాయాలను, ఆలోచనలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. క్వాంటం, ఏఐ రంగాలను ఏపీలో ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై విద్యార్థులకు సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పాలసీలు, అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువత ఆలోచన చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు.

## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

### జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు

### ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం



**వాషింగ్టన్,**

డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

## రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి

### బీహార్ సిఎం నితీశ్‌కు థరూర్ ప్రశంసలు



**న్యూఢిల్లీ,**

:కేంద్రంలోని భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఓ సారి మోడీని ప్రశంసిస్తూనే మరోమారు, ఉపాధి చట్టానికి గాంధృ పేరు తొలగించడంపైనా విమర్శలు గుప్పించారు. తిరువనంతపురంలో బిజెపి గెలుపును స్వాగతించారు. తాజాగా బిహార్‌లోని ఎన్డీయే కూటమి పాలనను అభినందించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టిందన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు థరూర్ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు తాను విన్న దానికంటే బిహార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. రోడ్లు బాగున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారని.. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయన్నారు. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయని థరూర్ అన్నారు. ఇటీవల సంవత్సరాల్లో చాలా మంచి పనులు జరిగాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గురించి ప్రశ్న అడగ్గా.. తనను ఇక్కడి రాజకీయాల్లోకి లాగొద్దని వ్యాఖ్యానించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉందన్నారు. థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. ఇక, కాంగ్రెస్ సీనియర్ నేత అయిన థరూర్.. ఇటీవల ప్రధాని మోదీని, అధికార భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. దీనిపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెలువడ్డాయి.

## రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

### జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం

### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి

**గుంటూరు,**

జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ? అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర్ణయం తీసుకుంటామన్నారు.

## బిర్యానీ తిన్న మత్స్యకారులకు ఫుడ్ పాయిజనింగ్

**కాకినాడ,**

కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతంలో విషతుల్య ఆహారం కలకలం రేపింది. తీర ప్రాంతానికి చెందిన కొందరు మృత్సకారులు అస్వస్థతకు గురవ్వడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఉప్పాడ తీర ప్రాంతానికి చెందిన 8 మంది మత్స్యకారుల సమూహం ఇటీవల చేపల లోడింగ్ కోసం బైరవపాలెం వెళ్లారు. తిరిగి వచ్చే సమయంలో ఆకలేసి తాళ్లరేవు సమీపంలో గల ఓ హోటల్లో బిర్యానీ ఆరగించారు. ఫుడ్ పాయిజన్ కావడంతో.. అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో వారిని యు.కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు స్థానికులు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అయితే.. అక్కడి వైద్యులు వీరిని పరీక్షించిన తర్వాత ప్రమాదమేమీ లేదని నిర్ధారించారు. దీంతో బాధితులు సహా వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం.. వారు పిఠాపురంలో చికిత్స పొందుతున్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

### మంచిర్యాలలో ముగ్గురు, ఖమ్మంలో ఒకరు మృతి

**మంచిర్యాల/ఖమ్మం**

రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మంచిర్యాల, ఖమ్మంలలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. తాజాగా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయుడుపేట బైపాస్ రోడ్డు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న పాముల కేశవులు అనే ద్విచక్ర వాహనదారుడిని ఖమ్మం నుంచి నాయుడు పేట వైపుగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీ కొట్టింది. దింతో తీవ్ర గాయాలపాలైన కేశవులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాల మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉగాదికి నంది నాటకోత్సవాలను నిర్వహించే ఆలోచన

### ఎపిలో నిర్మించే చిత్రాలకు రాయితీలు ఇస్తాం

### జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ్ ఉత్సవాలు

### పోస్టర్ ఆవిష్కరణచేసిన మంత్రి కందుల దుర్గేశ్

**అమరావతి,**

వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వీటిని తిరిగి అత్యంత వేడుకగా నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు. జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి కందుల ఆవిష్కరించారు. అనంతరం సినీ పరిశ్రమ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏపీలో షూటింగ్ జరుపుకొనే చిత్రాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం ఉంటుంది. నంది అవార్డులు.. నంది నాటకోత్సవాలు జరగాలి. నాటకాన్ని సినిమానూ సమానంగా చూడాలని సీఎం పలుమార్లు చెబుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారానికి త్వరలో సినిమాటోగ్రఫీశాఖ ఓ సమావేశం నిర్వహించనుంది.

## ఉపాధిహామీ పథకంలో మార్పు సరికాదు

### వెంటనే కేంద్రానికి ఎపి లేఖ రాయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

**విజయవాడ,**

ఉపాధిహామీ చట్టం స్థానంలో జీరాంజీ పథకం తీసుకురావడం సరికాదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, పేదలు, గ్రామీణ కూలీలు ఎక్కువమంది ఉన్నారని, కొత్త పథకం వల్ల వారందరికీ ఉపాధి పోతుందని తెలిపారు. రాయలసీమలోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ గతంలో ఆకలిచావులు ఉండేవని, ఉపాధిహామీ వల్ల తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం 50 రోజులు దొరుకుతున్న పనికి గ్యారంటీ లేకుండా పోతుందని పేర్కొన్నారు. నూతన నిబంధనల వల్ల రాష్ట్రంపై రూ.3000 కోట్ల భారం పడుతుందని వివరించారు. అయినా టిడిపి, వైసిపి నాయకులు నోరెత్తడం లేదని విమర్శించారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతోపాటు, రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని కోరారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు సోమవారం ఆందోళనకు దిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ చేపట్టిన చట్ట సవరణను వ్యతరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి.

## ఎంజి నరేగాకు తూట్లు పొడవడం దారుణం

### జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

### ఆర్ఎసెస్ భావజాలంతో పనిచేస్తున్న మోడీ

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగిన లెఫ్ట్ పార్టీలు

**విజయవాడ,**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి –జి రాం జి 2025 (వికసిత్ భారత్–గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజివికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేప్పట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం !-

రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్‌ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా



సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్‌ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచింది.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 23 అక్షర కలం ప్రతినిధి:- అంతర్జాతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్




జయంతిని పురస్కరించుకొని గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రీన్ వుడ్ (సీబీఎస్ఈ) పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. చంద్రమోహన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారు మాట్లాడుతూ.. విద్యార్థులు గణితంపై ఎక్కువ మక్కువను పెంచుకోవాలని, గణితంలోని సమస్యలను సులువుగా సాధించేందుకు అనేక పద్ధతులను శ్రీనివాస రామానుజన్ ప్రవేశపెట్టారని, గణిత శాస్త్రానికి పునాదులు వేసిన అసాధారణ మేధావి ఎన్నో గణిత సిద్ధాంతాలను ప్రపంచానికి అందించిన గణిత మేధావి అతను ప్రవేశపెట్టిన ఆవిష్కరణలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. గణితంలో ప్రతి సమస్యకు పరిష్కారముం టుందని, విద్యార్థులు గణిత శాస్త్రమును ఇష్టంగా స్వీకరించాలని కోరారు. మనిషి జీవితంలో ఆక్సిజన్ ఎంత ముఖ్యమో గణిత%శీ% అంతే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ గణిత మోడల్స్, గణిత భావనల ప్రదర్శన, విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వైఎస్ ప్రిన్సిపాల్ జి. తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. గణిత శాస్త్ర వేడుకలను ఘనంగా నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ భరద్వాజ నాయుడు ఏజీఎం పవన్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## కొండ్రోనిపల్లి గ్రామ సర్పంచ్ పి. సుధాకర్ కు ఘన సన్మానం:




**( అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కొండ్రోనిపల్లి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన పి. సుధాకర్ కు మంగళవారం నాడు గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువలతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలోని డ్రైనేజీలు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు పింఛన్లు ,పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందే విధంగా చూస్తానని ఆయన వివరించారు. అనంతరం పాఠశాల నువ్వు సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించే విధంగా చూడాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు రఘు, నర్సింలు, భూదేవి, లక్ష్మమ్మ, సంజీవ, మాధవి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మందిపల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డికి ఘన సన్మానం

**- బీసీ, ఎస్సీ, ఎస్టీ ,జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ, ఉప సర్పంచ్ చెట్టు కింది నరేష్ కు. సన్మానం...**




**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,)**

ధన్వాడ: నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంది పల్లి గ్రామ సర్పంచ్ గా సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా మంది పల్లి గ్రామ ఉపసర్పంచ్ నరేష్ ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ నుండి ఎన్నుకోవడం జరిగింది. గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువలతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ మిగతా వార్డు సభ్యులచే అధికారుల ద్వారా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందపల్లి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు , మహిళలు యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్టిసి విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాద్, కరీంనగర్, చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ అండ్ బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. జనవరి-2026 నెలలో రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన సంవత్సరం వస్తున్న సందర్భంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలకు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫోటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో కల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంతరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించబడుతుందని, ప్రజలకు తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి, వన్యప్రాణులు, కళా - సంస్కృతి, వారసత్వం, జలాశయాలు, వంటకాలు, గ్రామీణ జీవనం, రిసార్ట్స్, ఆధ్యాత్మిక ప్రాంతాలు, సాహస పర్యటనలు వంటి అంశాలపై ఫోటోలు, వీడియోలు పంపవచ్చని తెలిపారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫోటోలు, గరిష్టంగా 50 సెకన్ల నిడివి గల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్, సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 30 వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని, 10 మందికి హరిత హోటల్స్ లో 2 రోజులు, 1 రాత్రి ఉచిత వసతి కన్సోలేషన్ బహుమతులుగా అందజేస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ తేదీ లోగా ఎంట్రీలు పంపించాలని, విజేతలను సంక్రాంతి కైట్ ఫెస్టివల్ సందర్భంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఉపాధీ దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం



**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలకు ఉపాధీ దూరం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చటాన్ని నిరసిస్తూ మంగళవారం మాణిక్యారంలో ఉపాధి హామీ కూలీలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వ్యకాస నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్లో విపక్షాల నిరసనల మధ్యలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వీబీ జిరామ్ జి బిల్లు గా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదించడం పని పొందే రాజ్యాంగ హక్కును హరించడమే అవుతుందన్నారు. పేదలను దృష్టిలో ఉంచుకోని 2005 వామపక్షాల మద్దతుతో యూపీఏ%-%1 ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకవచ్చిందన్నారు. ప్రస్తుత ఎన్‌డీఏ బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని మోపటంతో పాటు ప్రజలకు పని గ్యారెంటీ ఊసు లేకుండా బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు రావడం ఆందోళనకరమన్నారు. కూలీలు పనిచేసే హక్కును హరించే ఉపాధి చట్టా సవరణను నిలుపుదల చేయాలని, ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం యధా తథంగా కొనసాగించాలని వ్యకాస రాష్ట్ర వ్యాప్తంగా అందోళనకు పిలుపునిచ్చిందన్నారు. ఈ ఆందోళన పోరాటాలలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు ఉపేందర్, రవి, నాగేశ్వరరావు వీరబాబు, సైదులు, లక్ష్మీ, ఉమావతి, సరస్వతి, పుల్లమ్మ, సుగుణమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రియాల్టర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్: డిసెంబర్ 23, ( అక్షర కలం న్యూస్): తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరా మాట్లాడుతూ రాష్ట్ర జిడిపిలో 25% వాటా ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్ని సజీవంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి రియల్ ఎస్టేట్ వ్యాపారిపై ఉందని అన్నారు. దీనికోసం సమగ్రమైన



శాస్త్రీయమైన ఆలోచనలను , ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఒక సెమినార్ నిర్వహించాలని సూచించారు.

## పల్లెర్ల గ్రామ నూతన సర్పంచ్ తండ మంజుల నరసింహ సన్మానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే బీర్ల

ఆత్మకూరు (ఎం)అక్షర కలం

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన తండ మంజుల నర్సింహా గౌడ్ ని ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మహిళా కో ఆపరేటివ్ ఛైర్పర్సన్ బండ్రు శోభరాణి తండ మంజులని శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ నన్ను సన్మానించడం సంతోషంగా ఉంది పల్లెర్ల గ్రామాన్ని



అభివృద్ధి చేస్తా గ్రామ ప్రజలందరూ కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్, జిల్లాల శేఖర్ రెడ్డి, పల్లెర్ల, ఉప సర్పంచ్ కనుకుంట్ల సారయ్య, మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# వైస్ కెప్టెన్ గిల్ ఎంపికపై ఉత్కంఠ

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. 2026 టీ20 ప్రపంచ కప్?కు సమయం దగ్గరపడుతున్న వేళ, డిఫెండింగ్ ఛాంపియన్ టీమ్ఇండియా తన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టు కూర్పు ఎలా ఉండబోతోంది? ఎవరెవరికి ఛాన్స్ దక్కుతుంది? అనే ప్రశ్నలకు రేపు సమాధానం దొరకనుంది. ముంబయిలోని బీసీసీఐ హెడ్ క్వార్టర్స్?లో శనివారం జరగబోయే అత్యంత కీలకమైన సమావేశంపై ఇప్పుడు అందరి దృష్టి పడింది.








## యువరాజ్ సింగ్, ఉతప్ప

# ఆస్తులు ఈడీ అటాచ్


### బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ.2.5 కోట్లు, ఉతప్ప రూ.8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్?లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రహెూర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1%ఇ% తో ఎండార్స్?మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్?ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది.కాగా, 2011 వన్డే వరల్డ్?కప్?లో టీమ్ఇండియా ఛాంపియన్?గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్?రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్?లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.




# తుది జట్టులోకి సంజూ శాంసన్

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న ఐదో టీ20 సమరంలో టాస్ ముగిసింది. ఈ నిర?యాత్మక పోరులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేత ృత్వంలోని టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించాలని పట్టుదలగా ఉంది. ఎందుకంటే ఇప్పటివరకు దక్షిణాఫ్రికాపై సొంత గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ కూడా గెలవలేదు. ఈరోజు గెలిస్తే ఆ లోటు తీరిపోతుంది. ఈ కీలక పోరు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు ప్రధాన మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్‌కు దూరమైన స్పీడ్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజూ శాంసన్ తుది జట్టులోకి వచ్చాడు. అలాగే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కు చోటు దక్కింది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా కాలి బొటనవేలికి గాయం కావడంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తన పేసర్ అన్రిచ్ నోకియాను పక్కన పెట్టి, స్పిన్నర్ జార్జ్ లిండేను బరిలోకి దింపింది. ఈ మ్యాచ్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మపైనే ఉన్నాయి.




## అడిలైడ్ గడ్డపై ట్రావిస్

# హెడ్ విశ్వరూపం

డిలైడ్ ఓవల్ మైదానాన్ని తన సొంత ఇల్లుగా మార్చుకున్న ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ మరోసారి వీరవిహారం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ మూడో టెస్టులో హెడ్ అదిరిపోయే సెంచరీతో చెలరేగిపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా ఆడుతూనే, ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేసి తన టెస్ట్ కెరీర్‌లో 11వ సెంచరీని నమోదు చేశాడు. ఈ సెంచరీతో అతను ఆస్ట్రేలియా దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల సరసన నిలిచి చరిత్ర సృష్టించాడు.ట్రావిస్ హెడ్ కేవలం 146 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. ఇందులో 8 ఫోర్లు, 2 సిక్సర్లు ఉండటం విశేషం. ఈ యాషెస్ సిరీస్‌లో ఇది అతనికి రెండో సెంచరీ. అంతకుముందు జరిగిన మొదటి టెస్టులో కూడా హెడ్ సెంచరీతో మెరిశాడు. అడిలైడ్ గడ్డపై హెడ్ బ్యాటింగ్ చేస్తుంటే ఒక లీడర్ లాగా కనిపిస్తున్నాడని, ఇంగ్లాండ్ బౌలర్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతని బ్యాటింగ్ పవర్ చూస్తుంటే ఇంగ్లాండ్‌కు ఈ టెస్టులో ఓటమి దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఈ సెంచరీ వెనుక ఒక చిన్న డ్రామా కూడా నడిచింది. హెడ్ 99 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ స్లిప్‌లో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేశాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన అదుతేమైన బంతికి హెడ్ దొరికిపోయినా, క్యాచ్ డ్రాప్ అవ్వడంతో బతికిపోయాడు. ఆ తర్వాతి బంతికే సింగిల్ తీసి తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఒక్క క్యాచ్ డ్రాప్ ఇంగ్లాండ్ జట్టు కొంపముంచింది.

## షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న ఎస్సి, ఎస్టి సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత సమావేశంలో చర్చించిన ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించేందుకు పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదించగా కొంతమేర మంజూరు చేయడం జరిగిందని, సదరు పరిహారం మొత్తాన్ని బాధితులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం నిర్వహణలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన సంక్షేమ వసతి గృహాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్య బోధన అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, బెక్కం రాజారావు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి అంజయ్య, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవ ఏర్పాట్ల పై వక్ఫ్ బోర్డు, మున్సిపల్, విద్యుత్ అధికారులు, మైనార్టీ నాయకుల తో జగ్గారెడ్డి సమీక్ష సమావేశం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

వచ్చే నెల జనవరి 9,10,11 వ తేదీలలో జరగనున్న ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఫతేఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన ఉర్సు సందర్భంగా ఫతే ఖాన్ దర్గా తో పాటు పరిసరాలు అంతటా, నాల్సాబ్ గడ్డ నుండి పాత బస్టాండ్ వరకు, జేసీ ఇంటి నుండి ఫతే ఖాన్ దర్గా వరకు, కోర్టు నుండి నాల్సాబ్ గడ్డ వరకు, ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఓల్డ్ ఆర్డీవో ఆఫీస్ వరకు పూర్తిగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచన.. రాబోయే ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల కోసం ఏర్పాట్ల పై సమీక్షహిందూ , ముస్లిం, క్రిస్టియన్ల పండుగలు ఏవైనా నేను నాన్ పొలిటికల్ గా పాల్గొంటాను, నా సహకారం అందిస్తానూంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి, నేను సంగారెడ్డి పట్టణానికి చెందిన వాడిని కాబట్టి ఇక్కడకు వచ్చానుఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాట్లు జరుగుతాయి. వారికి నా సహకారం ఉంటుందిఅనధికారికంగా నేను ఏం చేయాలో చేస్తాను, అధికారికంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు పక్కా గా జరగాలిఉర్సు సందర్భంగా ఫతే ఖాన్ దర్గా తో పాటు పరిసరాలు అంతటా, నాల్సాబ్ గడ్డ నుండి పాత బస్టాండ్ వరకు, జేసీ ఇంటి నుండి ఫతే ఖాన్ దర్గా వరకు, దర్గా ఉన్న కాలనీ లో పూర్తిగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచనలైటింగ్, టెంట్, సౌండ్ జెనరేటర్, పెయింటింగ్, మొబైల్ టాయిలెట్స్ కావాలని కోరిన ఉత్సవ కమిటీ నాయకులులైటింగ్, టెంట్, సౌండ్ లాంటి ఏర్పాట్లు మున్సిపల్ అధికారులు చేస్తారని పెయింటింగ్ తో పాటు మూడు నుండి నాలుగు వేల మందికి భోజన ఏర్పాట్లు తన స్వంత ఖర్చులతో చేస్తానని తెలిపిన



జగ్గారెడ్డిమంత్రి దామోదర, ఇంఛార్జ్ మంత్రి వివేక్, స్థానిక ఎంపి, స్థానిక ఎమ్మెల్యే కు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కి అధికారికంగా ఆహ్వానాలు అందించాలని వక్ఫ్ బోర్డు అధికారులకు సూచించారు.జనవరి నెల 6 వ తేదీ వరకు ఏర్పాట్లు అన్ని పూర్తి కావాలని . 6 వ తేదీన తాను విజిట్ చేస్తానని, అప్పటివరకు ఏర్పాట్లు పూర్తి కావాలిదర్గా లో తొలగించిన సేవ చేసే ఇద్దరు వ్యక్తులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కు సూచించిన జగ్గారెడ్డి ఫతే ఖాన్ దర్గా కు పర్మినెంట్ సౌకర్యాలు ఎం కావాలో ఒక డిజైన్ తయారు చేయండని అధికారులు, దర్గా కమిటీ కి సూచించిన జగ్గారెడ్డిసంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు వినతి పత్రం ఇచ్చి , అప్పుడే నిధులు విడుదల చేయిస్తానని తెలిపిన జగ్గారెడ్డిఫతే ఖాన్ దర్గా తో పాటు సిఎస్ఐ చర్చ్, వైకుంఠ పురం, మహేశ్వర శర్మ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం కు సైతం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భం లో నిధులు ఇప్పిస్తానని తెలిపిన జగ్గారెడ్డిసంగారెడ్డి ఫతే ఖాన్ దర్గా, సదాశివ పేట మహబూబ్ భాష దర్గా కమిటీ లు త్వరలో నియమించుమని సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి, వక్ఫ్ బోర్డు చైర్మెన్ అజ్మతుల్లా కు చెప్పానని, త్వరలో నియామకాలు పూర్తవుతాయని జగ్గారెడ్డి స్పష్టం చేసారు.



# కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం

### సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్
### ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు విషయమే తెలియదు
### నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**



కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో





విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నదీ జలాల అంశంపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీళ్లపై కనీస అవగాహన లేదని విమర్శించారు. ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను



ప్రిపేరయ్యి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తా' అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రి గురించి చెబుతూ 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వాళ్లు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హూంకరిస్తున్నారని, అబద్దాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వారికి ప్రజలపట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. డీపీఆర్ (ఆఖళీ) పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. సాగునీటి అంశంపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం తడబడుతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బెదిరింపులకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక



# ప్రపంచ మానవాళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు

**పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్**

**శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని చూపించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, ప్రపంచ మానవళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు శత్రువుని ప్రేమించాలని, ఏ పరిష్కారమైన శాంతితోనే పరిష్కారం కనబడుతుందని తెలిపారు. అన్ని మతాలను గౌరవించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రిస్మస్ పండుగ వేషాధారణలతో అలరించి, క్రిస్మస్ పాటలపై నృత్యాలు చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేయించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంను నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత, తిరుమల ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు హెప్సిబా, సునీతా, మంగ దేవి, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**



రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతు నేడు తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభంలో ఉన్నాడన్నారు. సాగు పెట్టుబడులు పెరగడం, పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, అప్పుల భారం ఒకవైపు ఉండగా, మరోవైపు దళారీ వ్యవస్థ రైతు శ్రమను దోచుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటకు న్యాయమైన ధర లభించకుండా మధ్యవర్తులు, దళారులు అధిక లాభాలు పొందుతున్నారన్నారు. ఈ అన్యాయ పరిస్థితిని అరికట్టకపోతే రైతు భవిష్యత్తు మరింత అంధకారమవుతుందన్నారు. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ క్రింది అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని, దళారీ వ్యవస్థను కట్టడి చేసి రైతు%–%ప్రభుత్వం మధ్య నేరుగా కొనుగోలు విధానాన్ని అమలు చేయాలని, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పారదర్శకతను పెంచాలని, పంట నష్టాలకు పూర్తి స్థాయి పరిహారం అందించాలని, రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, గోదాములు, కోల్డ్ స్టోరేజ్, రవాణా సదుపాయాలు విస్తరించాలని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, దేశం అభివృద్ధి చెందుతుందని, రైతుల సమస్యలను ప్రజా ప్రయోజనాల కోణంలో పరిగణించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు. సమావేశంలో గొడిశెల గురువయ్య, గూడుపు అప్పారావులు పాల్గొన్నారు.

# కేకే ఓసిపి కార్మికుల సమస్యను పరిష్కరిస్తా- రియాజ్ అహ్మద్

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 23 అక్షర కలం ప్రతినిధి:-**

హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బెద్దల విజయ్ కుమార్ పరిచయ కార్యక్రమం మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం రాధాకృష్ణ, ఎస్ఓ టూ జీఎం పర్సనల్ మేనేజర్ అశోక్, ఐఈడీ ఇంజనీర్ కిరణ్ ల కు, యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ పరిచయం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేకే ఓసీపీ లో పనిచేస్తున్న 80 మంది కార్మికులకు హౌస్ రెంట్ అలవెన్స్ రావడం లేదని రియాజ్ అహ్మద్ కి వారి సమస్యలను తీర్చాలని మొర పెట్టుకున్నారు. గతంలో ఎన్నో యూనియన్స్, మేనేజ్మెంట్ కి ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకున్న వారు లేరని, తమకు



రావలసిన న్యాయమైన హక్కుని ఎలాగైనా ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. దీనికి వెంటనే స్పందించిన రియాజ్ అహ్మద్ మేనేజ్మెంట్ తో మాట్లాడి కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రిజినల్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, భువన చంద్ర, సెంట్రల్ సెక్రెటరీ హరీష్ యాదవ్ నాయకులు నేరేటి కార్తీక్ పుల్లూరి మహేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**





ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దేవాపూర్ లో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా.... - ఉపాధ్యాయులకు సూచించిన.. - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

**కొల్చారం, డిసెంబర్23(అక్షర కలం):-**



మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబుల రూపంలో పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అక్కడ జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, పిల్లలలో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మలక్ పేట మెరుగైన వైద్యం యశోదతోనే సాధ్యం

**మిర్యాలగూడ డిసెంబర్ 23 అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణంలో మలక్ పేట యశోదా వైద్యబృందం మీడియా సమావేశం నిర్వహించింది. వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లాకి చెందిన చల్లా సునీత 37 సంవత్సరాలు 3 రోజులుగా కుడి చేతిలో నమ్మస్పృహ,తీవ్రమైన ఎడమ వైపు తలనొప్పి, మాట్లాడలేకపోవడం,అర్థం చేసుకోలేకపోవడం వంటి సమస్యలు బాధపడుతూ ఉండేది.స్థానిక ఆసుపత్రిలో చూపించగా ఎమ్మారైలో ఎడమ ఎంసీఏ ప్రాంతంలో ఇన్ఫార్క్ ఉన్నట్లు గుర్తించారు.వారు టెనెక్టిప్లేస్తో థ్రాంబోలిసిస్ చేసి మలక్పేట్ యశోదా ఆసుపత్రికి రిఫర్ చేశారు.యశోదాలో ఎంఆర్ఐ,సిటీ స్కాన్లు చేశారు.ఎమ్ 1-ఎమ్ 3 రక్తనాళాలు పూర్తిగా బ్లాక్ అయ్యి,మెదడులో పలుచోట్ల ఇన్ఫార్కులు ఉన్నట్లు గుర్తించామన్నారు.సకాలంలో నిర్వహించిన మెకానికల్ థ్రాంటెక్టమీ,సమగ్ర న్యూరో క్రిటికల్ కేర్ చికిత్సల తరువాత సునీత గణనీయమైన వైద్య పురోగతిని చూపించారు.ఆమె మాట్లాడే శక్తి,మాటలను అర్థం చేసుకునే సామర్థ్యం క్రమంగా మెరుగుపడింది.శరీర కదలికలు సక్రమంగా ఉండగా, కొత్త న్యూరోలాజికల్ లోపాలు ఏవీ నమోదు కాలేదు. ఫాలోఅప్ ఇమేజింగ్ స్కాన్లలో రక్తస్రావం లేకుండా ఇన్ఫార్క్ ప్రాంతాలు స్థిరంగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. రోగిని స్థిరమైన ఆరోగ్య పరిస్థితితో తగిన మందులు,ఫాలోఅప్ సూచనలతో డిశ్చార్జ్ చేశాము. ఈ కేసు యశోదా ఆసుపత్రి, మలక్పేట్ లో అందుబాటులో ఉన్న అధునాతన స్ట్రోక్ కేర్, న్యూరో ఇంటర్వెన్షన్, క్రిటికల్ కేర్,న్యూరో రీహ్యాబిలిటేషన్ నైపుణ్యానికి అద్భుతమైన ఉదాహరణగ పేర్కొన్నారు.అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటే పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.హరి కిషోర్ కామేపల్లి, కన్సల్టెంట్ న్యూరో,ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్,డా.సురిసెట్టి భరత్ కుమార్,కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్, వాసుకిరణ్ రెడ్డి యశోద హాస్పిటల్ ఇంచార్జ్, తదితరులు పాల్గొన్నారు.




# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**అక్షర కలం: చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ%శీ% 10వ వార్డుకు చెందిన కార్పెంటర్ గుంటోజు వెంకటేశ్వర్లు చారి మంగళవారం ఉదయం 6 గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మృతుని పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల నగదు ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడ వెంకటాద్రి, జిట్ట మల్లేష్, గుంటోజూ శ్రీనివాసచారి, బాస్పొజు అంజి చారి, వెల్దుర్తి పెదరాజు, బాసోజు రామాచారి, వెల్దుర్తి రవిశంకర్, శివనేని గూడెం ఈశ్వర్, బక్కతట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని తాండూరు మండలం రేపల్లెవాడలో గల మహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పటిష్టంగా రోడ్డు భద్రత నిబంధనలు అమలు

**జిల్లా రవాణా అధికారి సిహెచ్ రంజిత్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి సిహెచ్ రంజిత్ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులకు సరైన ధ్రువపత్రాలు లేకున్నా, నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమానికి నిర్దేశించిన 69.63 కోట్ల రూపాయల ఆదాయ లక్ష్యానికి గాను, ఇప్పటి వరకు 55.48 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 48 ఓవర్ లోడింగ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, 77 డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ చేయడం జరిగిందని, వసూలు చేయబడిన పన్ను, జరిమానాతో కలిపి మొత్తం 27.92 కోట్ల రూపాయలు కాంపౌండింగ్ రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ ఉత్తర్వుల ప్రకారం ఒకే వాహనం ఒక సంవత్సరం లోపు 2వ సారి, అంతకంటే ఎక్కు వసార్లు ఓవర్‌లోడ్ చేయబడినట్లు గుర్తించినట్లయితే, కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ అథారిటీ చట్టం ప్రకారం 6 నెలల పాటు వాహనం అనుమతిని సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సస్పెన్షన్ సమయంలో ఏదైనా సస్పెండ్ చేయబడిన వాహనం తిరుగుతున్నట్లు గుర్తించినట్లయితే, వాహనాన్ని స్వాధీనం చేయడం జరుగుతుందని, వాహన యజమానులు, డ్రైవర్లు మోటారు వాహన నియమాలను ఖచ్చితంగా పాటించాలని, ఓవర్‌లోడింగ్‌ను నివారించాలని, సురక్షితమైన ప్రయాణానికి, రవాణాకు సహకరించాలని తెలిపారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామానికి ఐదు సంవత్సరాలు ఉచిత మంచి నీళ్లు

**-ఫైల్ పై సంతకం చేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్**

**ఆత్మకూర్(ఎం) అక్షర కలం**



ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ యాదవ్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు. వారు గెలిస్తే ఐదు సంవత్సరాలు ఉచితంగా మంచి నీళ్లు అందిస్తా అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెడుతూ నేడు ఫైల్ పై తోలి సంతకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలిపించారు.ప్రజాసేవ నా లక్ష్యం గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తా అన్నారు.

## ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు- పాల్గొన్న డిజిఎం.



**అక్షర కలం/ సత్తుపల్లి**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జేవిఆర్ సిహెచ్ పి నందు డీజీఎం శ్రీ సోమశేఖర రావు సింగరేణి తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ,సింగరేణి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జేవిఆర్ సిహెచ్ పి లో 2025 సంవత్సరంకు సంబంధించి ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేసి సన్మానించారు. డీజీఎం సోమశేఖర రావు గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధి గురించి దానిలో జె.వి.ఆర్.సి.హెచ్.పి పాత్ర గురించి వివరించి ఉద్యోగులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, అధికారులు , యూనియన్ ప్రతినిధులు, డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి.

### - పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



**అక్షర కలం/ సత్తుపల్లి**

సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పాల్గొన్నారు.తల్లాడ మండలం పినపాక గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్, కల్లూరు మండలం లింగాల సబ్ స్టేషన్ లకు శంకు స్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా పినపాక సర్పంచ్ గా అత్యధిక ఓట్లతో విజయం సాధించిన గుర్రం శ్రీనును అభినందించారు భట్టి. సత్తుపల్లి లోని సింగరేణి ఆధ్వర్యంలోని జీఎం కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.ముందుగా ఖమ్మం లో బట్టి ని కలుసుకొని స్వాగతం పలికిన.. ఎమ్మెల్యే రాగమయి దయానంద్.సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి కి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో టీజీఎన్పీడీసీఎల్ ఎండి, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్ గిడ్డంగుల రాయల నాగేశ్వరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్, సీపీ, అడిషనల్ కలెక్టర్, ఏసిపి , ఏఎంసి చైర్మన్ లు సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి.

**ఊభ చెరువు లో చేప పిల్లలను వదిలిన టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.**

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



సదాశివపేట పట్టణంలోని ఊభ చెరువులో మంగళవారం %ు+××జ% చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి స్థానిక నాయకులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులు చేప పిల్లల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. ఇందులో భాగంగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శివాజీ, మత్స్యశాఖ ఏడి సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్ధన్న, సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్, ఆశి రెడ్డి, షాబుద్దీన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిరు, రాములు గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాయపాడు రమేష్, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు చాపల హనుమంతు, కార్యదర్శి నల్ల శంకర్, ఉపాధ్యక్షుడు నల్ల సుధాకర్, సంఘం డైరెక్టర్లు చాపల అనిల్, నల్ల నర్సింలు, నల్ల శ్రీనివాస్, పెద్ద శంకర్, కాంగ్రెస్ నాయకులు హాజీ, షెజ్జీ, మామిడి రాజు,తుల్జారాం, కొత్త గొల్ల శేఖర్, తుకారం,నాయకులు , కార్యకర్తలు, అధికారులు పాల్గొనారు.

# కూరగాయలు, పాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి

## తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

**హైదరాబాద్ అక్షర కలం**







తెలంగాణ రైతాంగం కూరగాయలు, పాలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాలని, తద్వారా రాష్ట్ర అవసరాలు తీరుస్తూనే, ఎగుమతి అవకాశాలు పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. ములుగు లోని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 11వ ఫౌండేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పండ్లు, కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం తగిన సబ్సిడీలు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విశ్వవిద్యాలయంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి, యువతను ఉద్యాన పంటల సాగు వైపు ఆకర్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం కొత్త విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ద్రాక్ష సాగుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొల్లాపూర్ మామిడి, బాలానగర్ సీతాఫలం పంటలకు విశిష్టతల దృష్ట్యా వీటిపై పరిశోధన ముమ్మరం చేసి ఎగుమతుల ద్వారా రైతులకు ఆదాయం పెంచాలని సూచించారు. మహారాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యాన ప్రాముఖ్య పాలసీలను అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంట సాగులో కీలకమైన విత్తనాలు డ్రిప్పు స్ప్రింక్లర్లు ఇతర వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉద్యాన వర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూరగాయల సాగు 12 లక్షలకు పైగా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. వర్సిటీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఆధునిక కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలు, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ట ఏఐ-ఎంఎల్, రిమోట్ సెన్సింగ్ లపై త్వరలోనే నూతన పరిశోధనలను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వర్సిటీలో విశేష సేవలందించిన బోధన, బోధనేతర సిబ్బందిని అవార్డులతో సత్కరించారు. వ్యవస్థాపక దినోత్సవం ప్రత్యేక ఉపన్యాసాన్ని డా. ఎస్.డి. శికమణి, మాజీ ఉపకులపతి, డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అందించారు. “ఉద్యానంలో కృత్రిమ మేధస్సు (ఏ ఐ ) వినియోగం” అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఆధునిక సాంకేతికతలు ఉద్యాన రంగ ఉత్పాదకతను పెంచడంలో కీలకంగా మారుతున్నాయని తెలిపారు. రైతులతో నిర్వహించిన పరస్పర చర్చలో కూరగాయలు, పండ్ల సాగు విస్తీర్ణం పెంపు, మార్కెట్ ధరలు, మధ్యవర్తుల కమిషన్లు వంటి అంశాలపై రైతులు తమ సమస్యలను వివరించారు. సాగుకు తగిన మద్దతు ధరలు కల్పించాల్సిన అవసరాన్ని రైతులు ఈ సందర్భంగా ప్రస్తావించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. జ్ఞాన ప్రకాష్, కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి డాక్టర్ బి. నీరజ ప్రభాకర్, డీన్ ఆఫ్ హార్టికల్చర డాక్టర్. జె. చీనా, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్. డి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం రాజశేఖర్, డాక్టర్ వీరాంజనేయులు, బోర్డు మెంబర్లు డాక్టర్ పి. ప్రశాంత్, డాక్టర్ బి.అనిత కుమార్, బోధన, బోధన సిబ్బంది, విద్యార్థులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## చెర్యాల గ్రామాన్ని సందర్శించిన రాజస్థాన్ అధికారుల బృందం




**సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం**

కంది మండలం చెర్యాల గ్రామంలో మంగళవారం రాజస్థాన్ అధికారుల బృందం పర్యటించింది. వారిని సర్పంచ్ రేఖా వెంకటరెడ్డి సాదరంగా ఆహ్వానించి గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. హరిత వనం సందర్శించిన బృందం చెట్ల పెంపకం ప్రకృతి పచ్చదనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలి

### అంబేద్కర్ విగ్రహానికి వినతి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

కేంద్ర ప్రభుత్వం 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని శ్రీరాంపూర్ సీసీ కార్నర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా మేము ఎంతో మాకంత వాటాకై ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో 50 శాతం రిజర్వేషన్ల దాటొద్దని తీర్పును బూచిగా చూపిస్తుందని, రాజ్యాంగంలో ఎక్కడ 50 శాతం రిజర్వేషన్లు దాటరాదని లేదని అన్నారు. సుప్రీంకోర్టు జడ్జీలు నలుగురు కలిసి తీసుకున్న నిర్ణయం మాత్రమే అని తెలిపారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లతో 50 శాతం సీలింగ్ దాటిందని, దానికి ఏ సీలింగ్ అడ్డురాదని, రాజ్యాంగ సవరణ ద్వారా 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి విద్యా, ఉద్యోగ , స్థానిక సంస్థలలో, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య, శాఖపూడి భీమ్ సేన్ , చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, రామగిరి రాజన్న చారి, ధర్మాజీ మల్లేష్, చెలిమెల అంజయ్య, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి..

**రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి..**

**మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన..**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.**

సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

నెలవారీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్, ఎబ్.బి.డబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టిగేషన్ లో వేగం పెంచాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని అధికారులకు సూచించడం జరిగింది. లాంగ్ పెండింగ్ కేసుల చేధనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఇన్వెస్టిగేషన్లో సందేహాలు ఉంటే, ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఎస్.హెచ్.ఓ లు తమ ఏరియాలో గల ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆయా ప్రాంతాలలో గల సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది “పాపిలోన్ డివైస్” లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ఆయా ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను



నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచలాని అన్నారు. అనంతరం యస్.హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ.. ప్రతి వాహనాన్ని రెగ్యులర్ సర్వీసింగ్ చేయిస్తూ, ఎలాంటి రిపేర్స్ లేకుండా పూర్తి కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. ముఖ్యంగా డ్రైవర్స్ వాహనాలను ఎట్టి పరిస్థితులలోనూ రాంగ్ రూట్లో నడపరాదని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు.ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్, డియస్పిలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్.ఐ లు రామా రావ్, రాజశేఖర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయానికి ద్వారం: న్యాయస్థానం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23:**

ప్రజాస్వామ్య దేశంలో న్యాయం ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాదు, సమాజ సమతుల్యతకు ఆధారం కూడా. అన్యాయం జరిగినప్పుడు దానికి పరిష్కారం చూపే అత్యున్నత వేదిక కోర్టు. కాబట్టి కోర్టును ఎవరు ఆశ్రయించవచ్చు అనే అవగాహన ప్రతి పౌరుడికీ అవసరం. తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోరే బాధిత వ్యక్తి కోర్టును ఆశ్రయించవచ్చు. జీవితం, స్వేచ్ఛ, ఆస్తి, గౌరవం వంటి హక్కులు భంగం చేయబడ్డాయని భావించినప్పుడు, చట్టపరమైన మార్గంలో కోర్టు తలుపు తట్టే హక్కు అతనికి ఉంది. ఇది భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన మౌలిక హక్కు. బాధితుడు చిన్నవాడు, అనారోగ్యంతో ఉన్నవాడు లేదా స్వయంగా న్యాయస్థానానికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నప్పుడు, అతని తల్లిదండ్రులు, సంరక్షకులు లేదా కుటుంబ సభ్యులు అతని తరఫున కోర్టును ఆశ్రయించవచ్చు. ఈ విధానం బలహీన వర్గాలకు న్యాయవ్యవస్థ అందుబాటులో ఉండేలా చేస్తుంది. వ్యక్తిగత ప్రయోజనం కాకుండా సమాజ హితం దృష్టిలో ఉంచుకొని కూడా కోర్టును ఆశ్రయించవచ్చు. ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) ద్వారా ఏ పౌరుడైనా ప్రజలకు సంబంధించిన సమస్యలను కోర్టు దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉంది. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, మానవ హక్కుల ఉల్లంఘనల వంటి అంశాల్లో పిఐఎల్ లు న్యాయవ్యవస్థను మరింత ప్రజలకు దగ్గర చేశాయి. అలాగే సంస్థలు, సంఘాలు, కంపెనీలు తమ చట్టబద్ధ హక్కుల పరిరక్షణ కోసం కోర్టును ఆశ్రయించవచ్చు. ప్రజాప్రయోజనానికి సంబంధించిన విషయాల్లో అవసరమైతే ప్రభుత్వాలు కూడా కోర్టును ఆశ్రయించి న్యాయపరమైన నిర్ణయాలు పొందవచ్చు. కొన్ని సందర్భాల్లో ప్రజలకు తీవ్ర ప్రభావం చూపే అంశాలు వెలుగులోకి వచ్చినప్పుడు, కోర్టు స్వయంప్రేరితంగా (సూ మోటు) కేసును స్వీకరించి విచారణ చేపట్టగలదు. ఇది న్యాయవ్యవస్థకు ఉన్న బాధ్యతాభావాన్ని ప్రతిబింబిస్తుంది. మొత్తంగా, కోర్టు న్యాయానికి ఆలయం లాంటిది. ప్రతి పౌరుడు తన హక్కులపై అవగాహన పెంచుకుని, అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా కోర్టును ఆశ్రయించడమే నిజమైన ప్రజాస్వామ్య విజయానికి సంకేతం.



అడ్వకేట్ రాజలింగు మోతె, ట్రైన్డ్ మీడియేటర్, మంచిర్యాల

# రోడ్లపైనే తిష్ఠ

**–భయం గుప్పిట్లో వాహనదారులు, పాదచారులు**

**అక్షరకలం చండూరు**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులపై పశువుల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. పట్టణంలోని ప్రధాన కూడళు ,, బజారు వీధులు ఆవులకు నిలయాలుగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.?ప్రమాదకరంగా మారిన ప్రయాణం? ముఖ్యంగా రాత్రి సమయాల్లో రోడ్డుకు ఇరువైపులా, ఒక్కోసారి రోడ్డు మధ్యలోనే పశువులు తిష్ట వేయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అకస్మాత్తుగా ఆవులు అడ్డం రావడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు కిందపడి గాయపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఆవులు ఒక్కోసారి కోపంతో ప్రజలపైకి వస్తుండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. పశువుల వ్యర్థాలతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయి.? రోడ్లపై వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వాటిని గోశాలకు తరలించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18,000గా నిర్ణయించాలి

**- సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ**

**–చండూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆశా వర్కర్ల ధర్నా**

**అక్షరకలం చండూరు**

ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.18,000 గా నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఎదుట ఆసంఘం చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ఆశా వర్కర్లతో పారితోషికం లేని అనేక పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా లెప్రసీ సర్వేలు నిర్వహించినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న లెప్రసీ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఈ సంవత్సరం చేపట్టే సర్వేలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా స్థానిక ఎన్నికలు, పల్స్ పోలియో కార్యక్రమాల్లో పనిచేసిన ఆశా వర్కర్లకు సంబంధించిన బిల్లులు కూడా ఇంకా చెల్లించలేదని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట పద్మ, లలిత, నీలజ్యోతి, వరలక్ష్మి, నాగమణి, పరమేశ్వరి, కారింగు జ్యోతి, జయమ్మ, వేదవతి, లక్ష్మి, సుమలత, భాగ్యలక్ష్మి, రేణుక, రోజా, జయమ్మ, దుర్గ తదితరులుపాల్గొన్నారు.



# అధికారం పోయిన అహంకారం తగ్గలే

**–అధికారం లేనప్పుడే కృష్ణ జలాలు గుర్తుకువస్తాయి**

**–సురభి నాటకాల లాగా కేటీఆర్, హరీష్ రావు తీరు**

**–రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం సస్యశ్యామలం**

**- సర్పంచ్ ఎన్నికలలో అన్ని వర్గాలు కాంగ్రెస్ వైపే**

**–వచ్చే ఏ ఎన్నికైన విజయం కాంగ్రెస్ దే**

**–డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**



అధికారం లేనప్పుడు, మాత్రమే కృష్ణా జలాలు గుర్తుకు వస్తాయని, అధికారం కోల్పోయిన కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ లకు అహంకారం తగ్గలేదని నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మండిపడ్డారు. మంగళవారం నల్గొండ కేంద్రంలోని వారి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన అవాకులు చవాకులు, చూస్తే కాంగ్రెస్ నాయకులకు ఆవేశం వస్తుందని అన్నారు. వారు చేసిన వ్యాఖ్యలు ఎటువంటి వాస్తవం లేదని అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన ఇంకా సిగ్గు రాలేదని కేసీఆర్ ఫామోజికి పరిమితం చేసింది రేవంత్ రెడ్డి కాదా అని నిలదీశారు. సిగ్గు లజ్జా లేకుండా నేడు కృష్ణ జలాలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, బిఆర్ఎస్ నేతలు 299 టీఎంసీలకు సంతకం పెట్టింది నీ అయ్యా కేసీఆర్ కాదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు ఎత్తు తగ్గించి తెలంగాణకు ద్రోహం చేసింది కేసీఆర్ అని అన్నారు. అసలు బిసి సొరంగం పనులు 10 సంవత్సరాల కాలంలో తట్టెడు మట్టి అయినా తీశారా అని ప్రశ్నించారు. చర్లగూడెం నెల్లికల్ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని కృష్ణరాంపల్లి, ఉదయ సముద్రం గ్రామంలో ప్రాజెక్టును ఎందుకు కట్టలేదని అన్నారు. 8.30 లక్షల కోట్లు అప్పు చేసిన విషయం వాస్తవం కాదని, అప్పుడు రాష్ట్ర రాబందుల లెక్క పీక్కు తిన్నది మీరు, కుటుంబమే అని, అన్నారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాలను శాశ్వతంగా ఎడారి చేయాలని కేసిఆర్ లో కుట్ర దాగి ఉందని ఆరోపించారు. జిల్లా మంత్రులైన ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నాయకత్వంలో జిల్లా సశ్యామలం అవుతుందని అన్నారు. రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని రైతులు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. నిన్న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుని పోటీ చేసి సిగ్గు లేకుండా మళ్లీ మాట్లాడుతున్నారని ఏద్దవ చేశారు. సర్పంచ్ ఎన్నికలలో 60 శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని మొన్న జరిగిన, కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం చూపి విజయాన్ని అందించాలని అన్నారు. పార్టీలో నాయకత్వం కోసం, కవిత, కేటీఆర్, హరీష్ రావులు తన్నుకుంటున్నది ప్రజలు చూస్తున్నారని అన్నారు. వీరి రాజకీయం చూస్తుంటే సురభి నాటకాలు గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవ చేశారు. నాడు ఆంధ్ర కాంట్రాక్టర్లకు తెలంగాణలోని ప్రాజెక్టులు కట్టబెట్టి కమిషన్లు తీసుకున్న ఘనత హరీష్ రావుకు ఉందని విమర్శించారు. 23వ పులికేసి లెక్క కేటీఆర్, హరీష్ రావుల, బ్రోకర్ రాజకీయం ఉందని అన్నారు. బీసీలకు అన్యాయం చేసి నేడు మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కంచర్ల భూపాల్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తే డ్రైనేజీ లో చెత్తలాగా ఉన్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై గాదరి కిషోర్ చేస్తున్న ఆరోపనలు అహంకారానికి నిదర్శనమని, బాల్క సుమన్ సంతోష రావులకు పదవులు వస్తే తెలంగాణ రాష్ట్రం నిరుద్యోగ సమస్య తీరుతుందా అని ప్రశ్నించారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే తన్ని తరుము తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కన్నారావ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, చింతమల్ల వెంకటయ్య, పుట్ట వెంకన్న గౌడ్, తిరుమలేష్, శివ గౌడ్, నరేష్, కర్నాటి మచ్చ గిరి, వేణు, సైదులు, తదితరులు ఉన్నారు.

# అంబేడ్కర్ భవన నిర్మాణ పనులు పర్యవేక్షించిన కలెక్టర్



**యాదాద్రిభువనగిరి అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనం నిర్మాణ పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మంగళవారం సందర్శించి పనుల పురోగతి పై సమీక్ష చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సీసీ రోడ్ పనులను పూర్తి చేయాలని ఆయన అన్నారు. ట్రాన్స్ఫార్మర్ పనులు వెంటనే చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, డీఈ ప్రసాద్, ఏఈ శ్యాం సుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు బర్రె సుదర్శన్, చిలుక మారి గణేష్, బండారు రవివర్ధన్, బర్రె ప్రమీల, పిట్టల బాలరాజు, నానం కృష్ణ, నల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్వకుంట్ల కవిత విస్తృత పర్యటన

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలపై స్పందించారు. మొదట బీబీనగర్ లోని ఏమ్స్ (ఆల్ ఇండియా మెడికల్ అండ్ సైన్సెస్) లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని, నూతన భవన నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కల్వకుంట్ల కవిత కు తెలంగాణ జాగృతి నాయకులు, విద్యార్థులతో కలిసి ఘన స్వాగతం పలికారు. గజమాలతో ఆహ్వానం పలికారు. విద్యార్థుల నుద్దేశించి కవిత మాట్లడుతారని ఆశించిన విద్యార్థులకు నిరాశే మిగిలింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులు అర్పించి ఉంటే బాగుండేదని అభ్యుదయవాదులు, అంబేద్కరిస్టులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం కల్వకుంట్ల కవిత రాయగిరి లో ట్రిబుల్ ఆర్ (రీజనల్ రింగ్ రోడ్డు) బాధితులతో కలిసి వారితో మాట్లాడారు. ట్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మూడు సార్లు మార్చారని, దీంతో రైతులు మూడు సార్లు భూములు కోల్పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆమె అన్నారు. గత ప్రభుత్వ కాలంలో రైతులకు బేడీలు వేసి, జైలుకు పంపిన సంఘటన నా దృష్టికి రాలేదని, ఒకవేళ వచ్చే ఉంటే నేను ఆనాడే రైతుల పక్షాన నిలబడి పోరాడేందుకు ముందుకు వచ్చేదాన్ని అని ఆమె అన్నారు. ఈ విషయం లో రైతులు నన్ను క్షమించాలని ఆమె కోరారు. భవిష్యత్తులో రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆనాడు ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన నిలబడి కొట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుతం మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు న్యాయం చేయాలని ఆమె కోరారు. కవిత పర్యటనలో జాగృతి రాష్ట్ర నాయకులు ఎండీ ఇస్మాయిల్ , జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజిత్ రావు, తంగెళ్ళపల్లి శ్రీకాంత్, వెల్దుర్తి శ్రీకాంత్, రైతు సంఘం నాయకులు అవుశెట్టి పాండు తదితరులు పాల్గొన్నారు.









# రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి జూమ్ సమావేశం

అక్షర కలం సిద్ధిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 : జిల్లాలోని తహసిల్దార్లు, ఎన్నికల బిఎల్ఓ, ఇతర రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి జూమ్ సమావేశం ద్వారా ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ గూర్చి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 31 లోపు ఎలక్టోరల్ రోల్ మ్యాపింగ్ 100 శాతం పూర్తి చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించారు. సూపర్ వైజర్ లు ఎల్లపుడు బిఎల్ఓ పని తీరును మానిటర్ చెయ్యాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్ వైజర్లు, బూతు స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. అన్ని మండలాలలోని మ్యాపింగ్ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదకనా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ లను ఆదేశించారు.







# వలకు చిక్కిన 16 కిలోల చేప

**అక్షర కలం, సిద్దిపేట్, డిసెంబర్ 23**



:నియోజకవర్గంలోని నంగునూర్ మండల కేంద్రంలోని పెద్ద వాగులో మృత్యకారులకు 16 కిలోల బరువు గల చేప వలలో పడింది మండల కేంద్రానికి చెందిన పాలైపు వెంకటయ్య పెద్దవాళ్లు చేపలు పట్టేందుకు వెళ్లాడు ఈ క్రమంలో వరకు పెద్ద చేపచికడంతో అతి కష్టం మీద ఒట్టు చేర్చాడు దాని బరువు 16 కిలోల వరకు ఉంటుందని తెలిపారు చేపలు గ్రామానికి తీసుకురావడంతో పెద్దదిగా ఉండటంతో గ్రామస్తులు వింతగా తిలకించారు.

# ప్రజలంతాదోహదపడాలి .. వెంకట పుల్లయ్య

**అక్షర కలం/ భద్రాచలం**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా దోహదపడాలని భద్రాచలం ఆర్టీవో వెంకట పుల్లయ్య పేర్కొన్నారు. భద్రాచలంలోని కూనవరం రోడ్డులో గల ఆర్టీవో కార్యాలయం ఆవరణలో



సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఇప్పటికే ప్రకృతి పరిత్యాల వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయని ప్రజలంతా మొక్కలు నాటడం ద్వారా అనేక ప్రకృతి వైపరీత్యాలనుంచి కాపాడుకోవచ్చని ఆయనతెలిపారు.

# హిందీ ప్రతిభ పరీక్షల్లో నకరేకల్ విద్యార్థులకు ద్వితీయ స్థానం



అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో గత నెల నవంబర్లో జరిగిన హిందీ మరియు తెలుగు రాష్ట్ర స్థాయి ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ ప్రతిభ పోటీల్లో నల్గొండ జిల్లా నకిరేకల్ సెంట్ ఆన్స్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న గజాల ఆఫ్రిన్ ఉత్తమ ప్రతిభను కనబరిచి హిందీ పరీక్ష విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిని సాధించింది. అదే పాఠశాలకు చెందిన తెలుగు పరీక్ష విభాగంలో టీ. జాహ్నవి తెలుగు



ప్రతిభా పరీక్ష విభాగంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ద్వితీయ స్థానాన్ని సాధించింది. ఈనెల 14వ తేదీన తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన మన సంస్కృతి సంస్థ అవార్డుల ప్రధానోత్సవానికి అనివార్య కారణాలతో గజాల ఆఫ్రీన్, టీ. జాహ్నవి హాజరు కాలేకపోవడంతో మన సంస్కృతి సంస్థ ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.డి. మహమూద్ అలీ విద్యార్థులకు వచ్చిన అవార్డు బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లీనా ఆంటోనీ కి అందజేశారు. సోమవారం సాయంత్రం పాఠశాలలో జరిగిన మినీ క్రిస్మస్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లీనా ఆంటోనీ, ఫాదర్ శాంతి రెడ్డి చేతుల మీదుగాగజాల ఆఫీస్ కి మూడు వేల నగదు బహుమతి ,జ్ఞాపిక, ప్రశంస పత్రం, తెలుగు విభాగంలో విజేతగా నిలిచిన టీ. జాహ్నవి 500 రూపాయల నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని. ప్రతిభ పరీక్షలు విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇటువంటి ప్రతిభా పరీక్షలు దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షర కలం: చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ%శీ% 10వ వార్డుకు చెందిన కార్పెంటర్ గుంటోజు వెంకటేశ్వర్లు చారి మంగళవారం ఉదయం 6 గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ మలి దిశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మృతుని పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల నగదు ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడ వెంకటాద్రి, జిట్ట మల్లేష్, గుంటోజూ శ్రీనివాసచారి, బాస్పాజు అంజి చారి, వెల్దుర్తి పెదరాజు, బాసోజు రామాచారి, వెల్దుర్తి రవిశంకర్, శివనేని గూడెం ఈశ్వర్, బక్కతట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ సర్పంచ్ గ ప్రమాణ స్వీకారం చేసిన పాయం స్వాతి.

ఇల్లందు / అక్షర కలం.



ఇల్లందు మండలంలోని పట్టణానికి ఆనుకొని ఉన్న బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆశీస్సులు మెండుగా ఉన్న సర్పంచ్ అభ్యర్థుల పోరులో పాయం స్వాతి విజేతగా నిలిచారు. గతంలో ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా పనిచేసిన పాయం స్వాతి రెండోసారి సైతం అవలీలగా బాలాజీ నగర్ సర్పంచ్ అభ్యర్థినిగా గెలిచింది. పాత గ్రామపంచాయతీకి కొత్తగా రంగులు వేయించి ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో కన్నుల పండుగగా సోమవారం జరిగిన ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమంలో పురోహితుని వేదమంత్రాల సాక్షిగా బాలాజీ నగర్ సెక్రటరీ రాజు చే బాలాజీ నగర్ గ్రామ సర్పంచ్ గా పాయం స్వాతి ప్రమాణ స్వీకారం చేసింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 8వ వార్డులో పోటీ చేసి గెలిచిన కట్టొజు ఈశ్వరమ్మ ఉప సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో పాయం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, రెండో వార్డ్ అభ్యర్థి వల్లాల రంజిత్ కుమార్, తదితర వార్డు మెంబర్లు అందరూ పాల్గొన్నారు.

# గోటూరు గ్రామాన్ని అభివృద్ధి కోసం కృషి చేస్తా

## గోటూరు గ్రామ సర్పంచ్ లావణ్య చంద్రమౌళి....

(అక్షర కలం ,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 23, )



ధన్వాడ మండల పరిధిలోని గోటూర్ గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని గోటూర్ గ్రామ సర్పంచ్ నాగమణి, చంద్రమౌళి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగమణి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గ్రామస్తులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య, వార్డు సభ్యులు శివలీల, మొగులమ్మ, వెంకటేష్, బాలకృష్ణయ్య, అశోక్, కె .రాములు, దేవమ్మ ,గౌడమ్మ, వెంకట్రాములు గౌడ్, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యంగుల బతుకుల్లో "వెలుగులు"

-వారికోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ త్రిపాఠి

- ఇదివరకే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

-105 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను ఇప్పించేందుకు చర్యలు

- నేడు టిటిడిసి లో పంపిణీ కార్యక్రమం

-హాజరుకానున్న ఈసీఐఎల్ అధికారులు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



దివ్యంగుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నల్గొండ జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ముఖ్యంగా వారికోసం ఇదివరకే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ సొంతంగా కదలలేని దివ్యాంగుల కోసం మూడు చక్రాల సైకిల్ స్థానంలో బ్యాటరీ సహాయంతో నడిచే మూడు చక్రాల సైకిళ్లను ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈసీఐఎల్ యాజమాన్యంతో మాట్లాడి జిల్లాలోని సుమారు 105 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ ను జిల్లా కలెక్టర్ ఇప్పిస్తున్నారు. నేడు ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ వద్ద ఉన్న మహిళా ప్రాంగణంలో ఈసీఐఎల్ సిఎస్ఆర్ నిధుల సహాయంతో జిల్లాలోని 105 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్స్ ను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రామస్వామి, ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు బాబు, ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, తదితరులు హాజరుకానున్నారు. జిల్లాలో సుమారు 55618 మంది దివ్యాంగులు ఉన్నట్లు అంచనా. వీరందరూ వివిధ వైకల్యాలతో బాధపడుతుండగా, అందులో కదలలేని వారిని గుర్తించి వారికి బ్యాటరీ సాయంతో నడిచే ట్రై సైకిల్ ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించారు. ముఖ్యంగా ప్రజావాణి కార్యక్రమంలో, అలాగే వివిధ సమయాలలో తమకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిల్ కావాలని వికలాంగులు కోరిన కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ఈసీఎల్ యాజమాన్యంతో మాట్లాడి పూర్తిగా సి ఎస్ ఆర్ ఫండ్ కింద వీటిని ఏర్పాటు చేయించారు. ఒక్కొక్కటి సుమారు 70 వేల రూపాయల విలువ చేసే మొత్తం 70 లక్షల రూపాయల విలువ కలిగిన 105 బ్యాటరీ ట్రై సైకిల్స్ ను ఈసీఐఎల్ వికలాంగులకు అందించనుంది. ఈ బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ వల్ల దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెరగడమే కాకుండా, వారు జీవనోపాదులను పెంపొందించుకునేందుకు మంచి అవకాశమని చెప్పవచ్చు. కిరాణా షాపు, చిన్నచిన్న షాపుల నిర్వహణ, సామాన్లను తెచ్చుకోవడం, ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి వెళ్లడం వల్ల వారికి ఎంతో చైతన్యం వస్తుందని చెప్పవచ్చు. ఒకే చోట ఉండడం వల్ల వారి మస్తిస్కంలో ఎప్పుడు చెడు ఆలోచనలతో ఉండడానికి ఆస్కారం ఉంది. అంతేకాక ఈ బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ వల్ల వారిలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందినమే కాకుండా, ఉల్లాసంతో వారు ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. దీని ద్వారా కొంతమంది దివ్యాంగుల జీవితాలలోనైన వెలుగు నింపవచ్చు. సదరం, ఆధార్ ధ్రువపత్రాలు కలిగి ఉండి గుర్తించిన దివ్యాంగులందరూ ఈ బుధవారం నిర్వహించే శిబిరానికి హాజరు కావచ్చు. ముఖ్యంగా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుదారులతోపాటు, ప్రభుత్వపరంగా బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ ఇచ్చినప్పుడు పొందలేకపోయిన వారు, చదువుకునే విద్యార్థులు, నిరుద్యోగ యువతకు వీటి పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా జిల్లాలోని పలువురు వికలాంగులకు వినికిడి యంత్రాలు, హ్యాండ్ స్టిక్స్, స్టాండ్స్ వంటి దివ్యాంగ పరికరాల ఆవశ్యకత ఎంతో ఉంది. వీటితోపాటు సీనియర్ సిటిజన్ లకు సైతం స్టిక్స్, స్టాండ్లు అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ జిల్లాలోని కొంతమంది దివ్యాంగులకైనా బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ఇవ్వడం వల్ల వారి కాళ్ళ పై వారు బతకడమే కాకుండా, కుటుంబాలకు తోడుగా నిలబడేందుకు ఆస్కారం ఉంది.

# వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా 25న నగరంలో టు కే రన్

జనవరిలో కవితా సంకలనం ఆవిష్కరణ

ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరు, మందడపు పిలుపు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




మాజీ ప్రధానమంత్రి, దీన్ దయాల్ సిద్ధాంతకర్త అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 25న ఖమ్మంలో టుకె రన్ నిర్వహించనున్నట్లు ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడ్తుతూ వాయిపేయి జీవితం, రచనలు, పాలనపై ఒక కవితా సంకలనం తీసుకురానున్నామని తెలిపారు. ఈ కవితా సంకలనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి 160 వుంది కవులు స్పందించి కవితలు పంపించారని, త్వరలోనే ఆవిష్కరణ చేయనున్నామని తెలిపారు. జయంతి ఉత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టామన్నారు. సమాజానికి ఒక శక్తివంతమైన స్ఫూర్తినిచ్చే ప్రదాతగా వాజ్‌పేయి ప్రధానమంత్రిగా తన బాధ్యతలను నిర్వహించడమే కాక తాను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆదరణ పొందారని అన్నారు. అలాంటి నేతను ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలనే ఆలోచనలతో తాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను అన్ని రాజకీయ పార్టీలను, పలు స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని ఈ కార్యక్రమాలు చేపడతామన్నారు.

**రేపు ఖమ్మంలో టూ కే రన్**

ఈ నెల 25న గురువారం ఉదయం పటేల్ స్టేడియం నుండి జెడ్పీసెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దుద్దుకూరి తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములై అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘనంగా నివాళులర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ వెంటనే నిర్మించాలి

చెన్నూరు డిసెంబర్ 23 అక్షర కలం ప్రతినిధి:-

చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ జైపూర్ ఎంపీడీవో కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, క్రీడా స్థలం ఉండి కూడా క్రీడలకు అనుకూలంగా క్రీడ స్థలం లేకపోవడంతో ఇబ్బందికర పరిస్థితి నెలకొందని, ప్రహరీ గోడ లేకపోవడం వల్ల అసంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ వెంటనే నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సాయి తేజ, రోహిత్, ఎండీ. సోఫియాన్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వ్యక్తిగత గోప్యత చాలా అవసరం : సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణిదర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

దేశంలో సైబర్ క్రైమ్‌లు రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణిదర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఆన్లైన్లో కష్టపడకుండా డబ్బులు రావాలి, తక్కువ టైంలో ధనవంతులం కావాలి అని ఆశపడేవారు సైబర్ క్రైమ్ కు గురవుతారన్నారు. శ్రమలేని డబ్బు సంపాదన ఫ్రాడేనన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ ఫిల్ చేయడం, తెలియని మ్యాట్రిమోనీకి ఫోటోలుతో సహా పూర్తి వివరాలు ఇవ్వడం ద్వారా కూడా సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో ఆధార్ కార్డుతో తీసుకున్న నీ సిమ్ కార్డు పై వేరేవాళ్లు వాడి నేరం చేశారని ఆకేసు మీ మీద పడిందని భయపెట్టి ఒంటరిగా మాట్లాడాలని, డబ్బులు ఇస్తే క్రైమ్ జరగకుండా చూస్తానని చేసేవి సైబర్ క్రైమ్ లే అన్నారు. ఇలా చదువుకున్న వారు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజ్‌లు, లాటరీలు, ఉద్యోగాలు, బహుమతుల పేరిట ఆశ చూపిస్తూ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను దొంగిలిస్తున్నారని ఏసిపి వివరించారు. అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తెలియని యాప్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని, తాము బ్యాంక్, పోలీస్ ల ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడమే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని వివరించారు. ఫిర్యాదు చేయడంలో ఆలస్యం జరిగితే డబ్బు లేదా డేటాను తిరిగి పొందడం కష్టమవుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ తరఫున పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీడియా కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని ఏసిపి ఫణిదర్ కోరారు. సైబర్ నేరాలపై సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్




లో సైబర్ వ్యక్తులను ఏర్పాటు చేశామని, 7 లక్షల లోపు సైబర్ క్రైమ్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ఏడు లక్షలు దాటి సైబర్ క్రైమ్ జరిగితే సైబర్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫేక్ కాల్స్ వస్తే భయపడకుండా, అనవసర కాల్స్ కి స్పందించకుండా ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జె (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాం నారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపా రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్, సీనియర్ నాయకులు తాళ్లూరి మురళి, ఏలూరి వేణు, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ క్యా తండా బి ఆర్ ఎస్

## కార్యకర్తలపై, కాంగ్రెస్ దాడులను ఖండించిన టీఆర్ఎస్ నాయకులు

**అక్షర కలం/ రఘునాథపాలెం:**




రఘునాథపాలెం మండలం జింకల తండా, రామ్ క్యా తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గుండాలు జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, రఘునాథపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మరియు రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. గెలిచిన ఆనందంలో హద్దులు దాటి, గొడవలకు దిగడం, కొట్టడం అనేది దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనం.ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రిగా ఉన్న వ్యక్తి అండదండలతో కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అహంకార చర్యలకు పాల్పడటం మరింత ఆందోళన కలిగిస్తోంది. అధికార బలం ఉందని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్యంలో అంగీకరించలేం.ఎన్నికల ఫలితాలను శాంతియుతంగా స్వీకరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉంది. కానీ గెలిచిన వెంటనే ప్రతిపక్షాన్ని భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతో దాడులు చేయడం రాజకీయ దౌర్భాగ్యానికి పరాకాష్ట.ఈ ఘటనపై సంబంధిత పోలీస్ అధికారులు వెంటనే స్పందించిదాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలనిమేము డిమాండ్ చేస్తున్నాం. బీఆర్పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్మే పార్టీ. మేము చట్టాన్ని గౌరవిస్తాం. కానీ మా నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగితే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు నెలకొల్పాలి. లేకపోతే మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించక తప్పదు.

# మార్షల్ ఆర్ట్స్‌లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థుల ఘన విజయం




**అక్షర కలం, ఆమనగల్లు :**

2025లో నిర్వహించిన తొలి నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాం పియన్ షిప్ పోటీల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) ఆమనగల్లు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. మాస్టర్ సోను శిక్షణలో రాటుదేలిన ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటి, మొత్తం 18 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించి ఘన విజయాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను బీఎస్ కే ఏ ( %దీూఖూ%) వ్యవస్థాపకులు, గ్రాండ్ మాస్టర్ షిహాన్ పృథ్వి అత్యంత విజయవంతంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి అనేక జట్లు పాల్గొన్న ఈ పోటీలో అన్ని జట్లతో పోలిస్తే కేజీబీవీ ఆమనగల్లు విద్యార్థులు అత్యధికంగా 18 బంగారు పతకాలు సాధించడం విశేషం. ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలవడమే కాకుండా, రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ వేదికపై కూడా ఆమనగల్లు విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పింది. జాతీయ స్థాయిలో ఇన్ని పతకాలు సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని విజయవార్త తెలుసుకున్న ప్రిన్సిపల్ పద్మజ్యోతి ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు,కోచ్ సోనూ కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత కష్టపడి మరిన్ని పతకాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో కూడా మన దేశానికి ప్రాతినిధ్యం వహించి పాఠశాల పేరును నిలబెట్టాలని ఆమె ఆకాంక్షించారు.


# మహాత్మా గాంధీ పేరు మార్పు పట్ల ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు మార్పును నిరసిస్తూ గాంధీచౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిపి అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది . వారు దానిని పరిశీలించి ప్రభుత్వానికి పంపిస్తానని చెప్పారు అని అన్నారు . ఈ సందర్భంగా అధ్యక్షులు సీతా చంద్ర రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కి జరిగిన ఈ అవమానాన్ని సహించేది లేదని యావత్ ప్రపంచం దీనిని ఖండిస్తుందని ఈ నిరసన కార్యక్రమాన్ని ఆపేది లేదని పేరు మార్పు



జరిగేంతవరకు విశ్రమించేది లేదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్ , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ విద్యానిధి చైర్మన్ డాక్టర్ డి పి సి రావు , ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు , పాల్వాయి సీతయ్య , పసుమర్తి రాంబాబు , కొప్పురపు బలరాం , జిల్లా ఆర్యవైశ్య నాయకులు కొదుమూరు జగన్నాథం , రాయపూడి రవికుమార్ , మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి జయరాం , ఊటూరి లక్ష్మీనరసింహారావు , రాయపూడి బలరామ్మూర్తి , గుంటుపల్లి వెంకటేశ్వరరావు , ఎడమ కంటి రామారావు , బూర్లే పుల్లారావు , ఎర్రం రామకృష్ణ , అవోప కృష్ణమూర్తి , చారుగుండ్ల రవికుమార్ , నాగుబండి సందీప్ , కురువెల్ల గోపాల కృష్ణమూర్తి , తేలుకుంట్ల ఓంకార్ , కందిబండ బిక్షమయ్య పాల్గొన్నారు .



# త్రివేణి విద్యార్థులకు సత్కారం తల్లిదండ్రులకు సన్మానం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: 2024-25 విద్యా సంవత్సరంలో త్రివేణి పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈరోజు త్రివేణి యాజమాన్యం సత్కారం చేయడం జరిగింది. త్రివేణి పాఠశాలలోని సత్తుపల్లి ఖమ్మం బ్రాంచ్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ సత్కారాన్ని








గ్రహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కేవలం చదువులోనే కాదు సద్గుణాలలోనూ అందరికంటే ముందుంటారని నిత్యం తమ యొక్క నైపుణ్యాలను పెంచుకోవడం కోసం ప్రయత్నం చేయడానికి త్రివేణి ఎల్లప్పుడూ అనుకూలమైన అవకాశాలను కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు త్రివేణి పాఠశాల తమకు ఒక మైలురాయి వంటిదని త్రివేణి పాఠశాలలో చదివించడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి,ప్రతి విద్యార్థి తనను తాను ఎల్లప్పుడూ తీర్చిదిద్దుకుంటూ ఇంట్రా మోటివేటర్గా ఎదగాలని అన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథ చార్యులు గారి చేత 2025- 26 విద్యా సంవత్సరంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ నిర్వహించడం జరిగింది. మనిషికి లేదా విద్యార్థికి తన మీద నమ్మకం ఉండాలని ఆత్మవిశ్వాసంతో పని చేస్తే విజయాన్ని సాధించవచ్చని, నమ్మకూడని విషయాల పట్ల లేదా అనవసరమైన విషయాల పట్ల విద్యార్థులు నమ్మకాన్ని కలిగి ఉంటే జీవితం లో ఏమి సాధించలేరని విద్యార్థులు ఎల్లప్పుడు తమను తాము ఉద్ధరించుకోవడం కోసం తమలో ఉన్న నైపుణ్యాలను శక్తిని గుర్తించుకుంటూ వాటిని అభివృద్ధి పరచుకోవాలని సూచించారు అంతేకాకుండా రానున్నది పరీక్షల కాలం ఈ సమయంలో విద్యార్థులు ఆహారపు అలవాట్లు మరియు వ్యక్తిగత అలవాట్లను తమ యొక్క లక్ష్యానికి అనుగుణంగా మార్చుకుంటూ తమను తాను సరిదిద్దుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని, నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఎవరి మీద వాళ్ళకి నమ్మకం ఉంటే వాళ్ళు కచ్చితంగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వంగిపురపు శ్రీనాథ చార్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సి ఏ సి నటరాజ్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ఖమ్మం త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ సత్తుపల్లి త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సరిత పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్,మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కబడ్డీ రైడర్ కు సన్మానం



అక్షర కలం, ఆమనగల్లు : ఇటీవల జరిగినటువంటి అంతర్జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలో తెలంగాణ టీంకు కెప్టెన్ గా వ్యవహరించి, అత్యుత్తమ రైడర్ గా రాణించిన విద్యార్థి సాయిచరణ్ ను ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు అధ్యక్షతన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.... విద్యార్థులు ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని అంకితభావంతో కృషిచేసి, లక్ష్యాన్ని చేరుకొని విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, భాస్కర్, కళాశాల అధ్యాపకులు జై పాల్,పర్వతాలు, నాగమణి, విష్ణు రవి, విజయ, రాజు, వేణుగోపాల్, సుశీల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రిభువనగిరి అక్షరకలం**

యాదగిరిగుట్ట మండలం దాతార్పల్లి, రాళ్ల జనగాం గ్రామాల్లోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతు రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వెంటనే పూర్తిచేసి గృహ ప్రవేశాలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులు మొదలుపెట్టి ఎన్ని రోజులు అవుతుందని లబ్దిదారులును అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం చేసే తాఫీ మేస్త్రిని ఎంత రేటుకు మాట్లాడుకున్నారని, ఇటుక, సిమెంటు తదితర అవసరమైన మెటీరియల్ ను ఏ షాపులో ఎంత రేటు కి కొనుగోలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మిగిలిన ఉన్న పనులు కూడా త్వరగా పూర్తి చేసుకుని, గృహప్రవేశం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్న చికెన్, గుడ్ల ధరలు

**- కేజీ చికెన్ రూ. 300, గుడ్డు రూ. 8**




**అక్షర కలం, చండూర్**

గత కొన్ని రోజులుగా ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు సామాన్యుడికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. తాజాగా మాంసాహార ప్రియులకు భారీ షాక్ తగిలింది. అటు కోడిగుడ్లు, ఇటు చికెన్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.

**గుడ్డు 'ధర' ఘాటు..**

ఎన్నడూ లేని విధంగా రిటైల్ మార్కెట్‌లో ఒక కోడిగుడ్డు ధర రూ. 8 కి చేరుకుంది. సాధారణంగా రూ. 5 నుండి రూ. 6 మధ్య పలికే గుడ్డు ధర ఒక్కసారిగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చలికాలం పెరగడం, డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

**ముక్క లేనిదే ముద్ద దిగదు.. కానీ..**

చికెన్ ప్రియుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్ ధర కిలో రూ. 300 దాటేసింది. లైవ్ కోడి ధర: కిలో రూ. 160 - రూ. 180 వరకు ఉంది. స్కిన్‌లెస్ చికెన్: రూ. 280 - రూ. 310 మధ్య విక్రయిస్తున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు...**

**దాణా ఖర్చులు:**

సోయాబీన్, మొక్కజొన్న వంటి కోళ్ల మేత ధరలు విపరీతంగా పెరగడం.ఉత్పత్తి తగ్గుదల: వాతావరణ మార్పుల వల్ల కోళ్ల ఫారాలలో ఉత్పత్తి తగ్గడం.పెరిగిన డిమాండ్: కార్తీక మాసం ముగియడం, ఫంక్షన్లు మరియు చలికాలం కారణంగా మాంసాహారానికి డిమాండ్ పెరగడం.ఈ ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే సామాన్యుడి భోజనంలో 'ముక్క', 'గుడ్డు' కనిపించడం కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హెూటళ్లు, మెస్‌లలో కూడా ధరలు పెంచే యోచనలో నిర్వాహకులు ఉన్నారు.



# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం






**అక్షర కలం :చిట్యాల ,(డిసెంబర్ 23)**

నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రైతుల వేషధారణతో అలరించారు. అంతేకాకుండా విద్యార్థులు రైతులు పడే కష్టాలను వివరిస్తూ పాటలు పాడుతూ, రైతుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ నాటకాన్ని ప్రదర్శించారు అనంతరం విద్యార్థులను రైతులు చేసే అటువంటి పనులను చూపించడం కోసం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు చిట్యాల లో పలుమార్లు ఆదర్శ రైతుగా ఎంపికైన కొనతం సంత రెడ్డిని పాఠశాల విద్యార్థులు సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో ఐదవ ప్రధాని అయిన చౌదరి చరణ్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనను భారత దేశ రైతుల విజేతగా పరిగణిస్తూ జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటాం అని అన్నారు. అంతేకాకుండా ప్రపంచానికి అన్నం పెట్టే రైతుకు ప్రత్యేకమైనటువంటి రోజు కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందని, రైతు సెలవు తీసుకుంటే ప్రపంచానికి తిండి కూడా ఉండదని, చెమట చుక్కలనే సేద్యంగా మార్చి ప్రపంచానికి అన్నం పెట్టే రైతుకు ప్రతి ఒక్క భారత పౌరుడు సముచిత గౌరవం ఇవ్వాలని అన్నారు. సైనికులు సరిహద్దుల్లో రక్షణగా ఉంటే దేశానికి అన్నం పెట్టే రైతు మరొక పెద్ద రక్షణగా రైతులు ఉంటున్నారని, భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని ఇచ్చాడని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో రైతు చేసే కృషి ఎంతో కీలకమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి "డాక్టర్ రామారావు"

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాల విద్యార్థుల కంటి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు డా.డి.రామారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ సహాయ పాఠశాలలు, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనారిటీ సంక్షేమ, సామాజిక సంక్షేమ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మదర్సాలు మరియు ఇతర విద్యాసంస్థల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చూపు లోపాలు, దృష్టి సంబంధిత సమస్యలను తొలిదశలోనే గుర్తించి, అవసరమైన చికిత్సలు అందించడం జరుగుతుంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ కంటి పరీక్షల కార్యక్రమం అమలు చేయబడుతుందని పేర్కొన్నారు.కంటి పరీక్షలను పారా వైద్య కంటి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనుండగా, పిల్లల ఆరోగ్య పరీక్షల బృందాలు సహకరించనున్నాయి. ప్రతి బృందానికి ఇద్దరు ఆశా కార్యకర్తలు సహాయంగా వ్యవహరించనున్నారు. రోజుకు సగటున రెండువందల యాభై నుంచి మూడు వందల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బృందాల రాకపోకల కోసం వాహన సౌకర్యం కూడా కల్పించబడుతుందని చెప్పారు. ప్రారంభమవుతుందని, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కంటి పరీక్షల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించి నివేదికలు ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తెలియజేసింది. మరియు డాక్టర్ డి.రాములు నాయక్, హెచ్.ఓ.డి. ఆప్తమాలజీ మరియు డాక్టర్ వేణు మాధవరావు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గ్రామపంచాయతీ కార్మికుని పై దాడి చేసి కొట్టిన వారిని శిక్షించాలని, "సిఐటియు నేత కే నరేంద్ర"

**అక్షర కలం/ కారేపల్లి:**

సీతారాంపురంలో గ్రామపంచాయతీ డ్యూటీ లో పనిచేస్తున్న బచ్చల దశరథ పై దాడి చేసి తీవ్రంగా కొట్టిన అతనిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కె హుస్సేన్, సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇప్పటికే కారేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారికి ఫిర్యాదు చేశామని, ఎంపీఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీతారాంపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఒక అభ్యర్థికి బచ్చల దశరథ ఓటు వేయలేదని దానితోపాటు ఊరిలో ఎవ్వరు ఓటు వేయకపోవడానికి కారణం నీవేనని



ఆరోపిస్తూ దశరథ పై దాడి చేయడం దుర్మార్గమని, గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రామపంచాయతీ కార్మికులకు ఏమిటి సంబంధం అని ఎన్నికల నిర్వహణలో పనిచేయడమే, వారికి ఇచ్చిన బాధ్యతను నెరవేర్చటమే గ్రామపంచాయతీ కార్మికుల విధి అని అలాంటి వారిపై దాడి చేయడం అందరూ ఖండించాలని, పై అధికారులు వెంటనే స్పందించి సదరు వ్యక్తిపై చట్టపరికారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల్లో పనిచేసినందుకు గాను రెమ్యూనరేషన్ గా చెల్లిస్తున్న డబ్బులను మండలంలో 132 మంది గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని, కేవలం 40 మందికి ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూడటం కార్మికులకు అన్యాయం చేయడమేనని పై అధికారులు వెంటనే స్పందించి కార్మికులందరికీ ఆ రెమ్యూనరేషన్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావు, కొమరయ్య, యూనియన్ కోశాధికారి శ్రీను, పాలిక తిరపయ్య, మీ ఉపేందర్, మోతిలాల్, మోహన్, దశరథ కుమార్, హేమ్చంద్,చుక్క, బి రమేష్ తదితరులతోపాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను జరీచేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**-పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**





విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు తహసిల్దార్లు జాప్యం లేకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను జరీచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇందుకుగాను అవసరమైతే ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె ఆర్డిఓ, డిఈఓ లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ప్రి మెట్రిక్ ఉపకార వేతనాల పంపిణీ పై వచ్చిన దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, దరఖాస్తుల శాతాన్ని ఎంపీడీవో,తహసీల్దార్ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాల కారణంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని కుల, ఆదాయ ధ్రువ పత్రాలను జారీ చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని నల్గొండ ఆర్డివో అశోక్ రెడ్డి, డిఈవో బిక్షపతి లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహిస్తూ పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరతగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను సైతం వెంటనే చెల్లించాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి పనులు పూర్తికావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను, సిబ్బంది, డాక్టర్ల అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తో పాటు, ఆసుపత్రిలో ఉన్న వైద్య సేవలు, పరికరాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా టిబి అధికారి డాక్టర్ కల్యాణ చక్రవర్తి, డిఈఓ బిక్షపతి, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో, కనగల్ సర్పంచ్ మురళి గౌడ్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బీఆర్ఎస్ నేతలకు ప్రజల ద్వారా బుద్ధి చెప్పిస్తాం

## కెసిఆర్ మీకు అసెంబ్లీ అంటే భయం ఎందుకు


## తోలు వలుస్తాం అంటే ఇక్కడ ఖాళీగా ఎవరూ లేరు... చూస్తూ ఊరుకోం "డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క"

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజలకు పనికొచ్చే సంక్షేమ పథకాలు చేపడుతున్నాం కాబట్టే ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన 85% మందిని సర్పంచులు గా గెలిపించి పంపిస్తే తోలువలుస్తా అని కేసిఆర్ మాట్లాడుతున్నారు మాకు దిగజారి మాట్లాడడం రాదు చేతల ద్వారా ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్పిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో పలు సబ్ స్టేషన్ ల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన వారికి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. రెండు సంవత్సరాల పాటు ఫామ్ హౌస్ లో పడుకొని నిన్న, మొన్న ఒక పెద్దాయన మీడియా సమావేశంలో మాట్లాడుతున్నారు అంటే ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి మంచిగా చేయండి అని ఆశీర్వదిస్తారని భావించాం కానీ ఆయన తోలు తీస్తాం అంటూ మాట్లాడటం సరైంది కాదు అన్నారు. తోలు తీస్తాం అని కెసిఆర్ అంటున్నారు ఆయన తోలు వలిచే ఉద్యోగం ఎప్పుడు తీసుకున్నారో అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా రెండు సంవత్సరాల్లో ఒక్కరోజు కూడా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అసెంబ్లీ అంటే కెసిఆర్ కు ఎందుకంత భయం అన్నారు. అసెంబ్లీకి రాణి ఆయనకు అసలు ప్రధాన ప్రతిపక్ష నాయకుని హెూదా అవసరం లేదా? ఆయనకు ఆ హెూదా అవసరమా? అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉన్న పది సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా తాను ఏ ఒక్కరోజు అసెంబ్లీకి గైర్హాజరు కాలేదు, ప్రతిరోజు ప్రజల సమస్యలపై అసెంబ్లీలో గళం విడిపించామని డిప్యూటీ సీఎం అన్నారు. పదిమంది నాయకులను పక్కన కూర్చోబెట్టుకొని ప్రజల కోసం పనిచేస్తున్న వారిని తోలు వలుస్తాం అంటే చూస్తూ ఊరుకోం, ఇక్కడ ఖాళీగా ఎవరూ లేరు అని డిప్యూటీ సీఎం ఘాటుగా బదులు ఇచ్చారు. రాష్ట్రంలో అత్యంత ప్రజాస్వామ్య పద్ధతుల్లో సర్పంచ్ ఎన్నికలు జరిగాయి, ఆ ఎన్నికల్లో టిఆర్ఎస్ మద్దతుదారులు ప్రజలకు అన్ని విషయాలు వివరించారు అయినప్పటికీ కాంగ్రెస్ బలపరిచిన 85 శాతం మంది అభ్యర్థులను రాష్ట్ర ప్రజలు గెలిపించి ఆశీర్వదించారని డిప్యూటీ సీఎం తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నువ్వు పనికిరాని పక్కకు కూర్చోబెట్టారు, తాజాగా సర్పంచ్ ఎన్నికల్లో అంతకన్నా ఎక్కువ మెజారిటీతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు పల్లె ప్రజలు పట్టం కట్టారని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ



రైజింగ్ అవుతుంది, రాష్ట్రానికి దేశవ్యాప్తంగా నాయకులు, బడా పారిశ్రామికవేత్తలు తరలివస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వాన్ని పొగుడుతున్నారు ఈ సమయంలో తాము ఎక్కడ కనిపించకుండా పోతామని ఆందోళనతో రెండు సంవత్సరాల తర్వాత బయటకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై విషయం కక్కి తిరిగి ఫామ్ హౌస్ లో పడుకోవడానికి వెళ్లారు మీకు ప్రజలే బుద్ధి చెబుతారని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని 94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 85 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందారని ఈ మధ్యకాలంలో ఏ రాజకీయ పార్టీకి ఇంత పెద్ద ఎత్తున ప్రజల ఆశీర్వాదం లభించలేదని అన్నారు. ప్రజల మధ్య నిలబడి ప్రజల కోసం ఇందిరమ్మ రాజ్యం నిర్ణయాలు చేయడంతోనే సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో గెలుపొందారని డిప్యూటీ సీఎం తెలిపారు. సబ్ స్టేషన్ ల ద్వారా మాకేం వస్తుందని కొంతమంది అనుకుంటున్నారు కానీ కరెంటు లేకుండా కాలం గడిచే పరిస్థితి లేదనే డిప్యూటీ సీఎం అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన సత్తుపల్లి నియోజకవర్గంలో రైతుల పొలాలకు నీళ్లు రావాలంటే నాణ్యమైన కరెంటు కావాలి, గృహ అవసరాలే కాదు వ్యవసాయ అవసరాలకు సక్రమంగా కరెంటు కావాలంటే సబ్ స్టేషన్లు అవసరం అని అన్నారు. పాత పి నపాక గ్రామం పరిసర ప్రాంతాలకు అవసరమైన మూడు సబ్ స్టేషన్లు ఒకేసారి భూమి పూజ చేసుకుంటున్నాము అంటే ఇది ఒక పండుగలాంటి కార్యక్రమం అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 86,290 గృహ విద్యుత్ వినియోగదారులు ఉండగా ఇందులో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందుకుంటున్న వారు 55,885 మంది ఉన్నారని అంటే సత్తుపల్లి నియోజకవర్గంలోని గృహ విద్యుత్ వినియోగదారుల్లో 66% మంది ఉచిత విద్యుత్తు పొందుతున్నారు అని తెలిపారు. ఒక్క సత్తుపల్లి నియోజకవర్గంలోని 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కింద 123 కోట్లు స్థానిక ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖకు ఆ డబ్బులు చెల్లిస్తుందని వివరించారు. పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు పది సంవత్సరాల కాలంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమానికి పక్కకు వేశారు మేము ఒక మొదటి సంవత్సరంలోనే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 26 వేల కోట్లు పంపిణీ చేశాము అని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నాం ఇందుకుగాను ప్రభుత్వం 13,500 కోట్లు పేదల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ పేరిట మాయ మాటలు చెప్పి గత పాలకులు 10 సంవత్సరాలు గడిపారు కానీ మేము అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు ఐదు లక్షలు వెచ్చించి ఒక్కో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత నాలుగున్నర లక్షల మందికి ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపుసెట్ల ద్వారా ఉచితంగా రైతులకు విద్యుత్ పంపిణీ చేస్తున్నాం ఇందుకుగాను ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతుల పక్షాన 12,500 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955